క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మాటూరులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మధిర: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించటం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి కృష్ణమాచార్యులు తెలిపారు. మండలంలోని మాటూరు గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లల్ని చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం



కంటి పరీక్ష చేస్తున్న వైద్యురాలు

కారేపల్లి: మండలంలోని తొడితలగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ బానోత్ కుమార్, ఎంపీటీసీ సభ్యుడు ఉమాశంకర్‌లు గురువారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోషయ్య, ఎఎన్ఎం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీలుగు విత్తనాలు పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో సొసైటీ కార్యాలయంలో గురువారం డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి రైతులకు సబ్సిడీ జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను కొనుగోలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరపాటి సుందరమ్మ, ఉప సర్పంచ్ అయిలూరి నాగిరెడ్డి, ఎంపీటీసీ యశోద, సీఈఓ కృష్ణ, ఏఈఓ బాలకృష్ణ, డైరెక్టర్లు శ్రీనివసరావు, జాన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఎఫర్ట్ సంస్థ సభ్యులు

బోనకల్: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. చైల్డ్ రైట్స్, యూ సంస్థ సహకారంతో ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. బడిఈడు పిల్ల ల్ని పనిలో పెట్టుకుంటే వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారాన్ని అందించాలన్నారు. జూన్ 12న ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సైదానాయక్, గ్రామపెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎఫర్ట్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జేబుదొంగలు హల్‌చల్

చింతకాని: మండలంంలోని బస్వాపురం గ్రామంలో జేబుదొంగలు గురువారం హల్‌చల్ చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో భక్తులు పూజల్లో పాల్గొన్న సమయంలో దొంగలు పలువురి జేబుల్లో ఉన్నటువంటి నగదు పర్సులు, సెల్‌ఫోన్లను దొంగిలించారు. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పలువురు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా చెరువుల పండుగ



బోనకల్: కలకోట గ్రామంలో..



చింతకాని: వందనం గ్రామంలో నృత్యం చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్



పెనుబల్లి: బయ్యన్నగూడెంలో..



కల్లూరురూరల్: చంద్రుపట్లలో మహిళల కోలాటం



గోపవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



ఎర్రుపాలెం: జమలాపురం చెరువు వద్ద బతుకమ్మలకు పూజ చేస్తున్న మహిళలు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నిర్వహించిన చెరువుల పండుగ కొణిజర్ల, ఏన్కూరు, చింతకాని, కల్లూరు, పెనుబల్లి, బోనకల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కొణిజర్లతో పాటు తనికెళ్ల, గుబ్బగుర్తి, గోపవరం, పెద్దగోపతి, పెద్దముగనాలలోని చెరువుల వద్ద, ఏన్కూరులోని కేసుపల్లి, తూతకలింగన్నపేట, ఏన్కూరు, జన్నారం, సూర్యతండ, నాచారం, ఒంటిగుడిసే, పికె బంజర గ్రామాల్లోని చెరువుల వద్ద, చింతకానిలోని వందనం చెరువు వద్ద, కల్లూరులోని చంద్రుపట్ల చెరువు వద్ద, బోనకల్‌లోని కలకోట చెరువు వద్ద, పెనుబల్లి చెరువు వద్ద, ఎర్రుపాలెం మండలంలోని మీనవోలు, జమలాపురం, రామన్నపాలెం, ఇనగాలి, తక్కెళ్లపాడు, బనిగండ్లపాడు, మామునూరు, అయ్యవారిగూడెం, భీమవరం, జమలాపురం, రేమిడిచర్ల తదితర గ్రామాల్లోని 13 చెరువుల వద్ద, ముదిగొండ మండలంలోని పమ్మి, చిరుమర్రి, సువర్ణాపురం, వల్లబి చెరువుల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, బతుకమ్మ, బోనాలతో ఊరేగింపుగా చెరువుల వద్దకు చేరుకుని మహిళలు హారతులిచ్చారు. బతుకమ్మలకు పూజలు చేసి చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం పలుచోట్ల అన్నదానాలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాలల్లో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణనాయక్, ఎంపీపీలు దేవరకొండ శిరీష, హరిప్రసాద్, ఎంపీడీఓలు ఆర్.రమాదేవి, బి.శ్రీనివాసరావు, ఎంపీఓలు పి.ప్రభాకర్‌రెడ్డి, సూర్యనారాయణ, జెడ్పీటీసీలు శీలం కవిత, పసుపులేటి దుర్గ, సర్పంచ్‌లు మందరపు లక్ష్మి, వల్లూరి వరలక్ష్మి, వాకదాని కన్నయ్య, సువార్త, విజేత, సూరంపల్లి రామారావు, ఎంపీటీసీ సభ్యులు, డ్వాక్రా మహిళలు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల/ఏన్కూరు/చింతకాని/కల్లూరు/పెనుబల్లి/బోనకల్/ముదిగొండ/ఎర్రుపాలెం



ముదిగొండలో చెరువు వద్ద కోలాహలం



ఏన్కూరు: సూర్యతండలో చెరువు వద్ద పూజలు చేస్తున్న దృశ్యం



కొణిజర్ల చెరువు వద్ద వేడుకలు నిర్వహిస్తున్న మహిళలు

ముందస్తు వరిసాగుపై అవగాహన

వైరారూరల్: మండలంలోని గొల్లపూడి రైతువేదికలో గురువారం ముందస్తు వరిసాగుపై మండల వ్యవసాయశాఖ అధికారి ఎస్.పవన్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి ఏటా పంట దిగుబడుల సమయంలో అకాల వర్షాలు, తుఫాన్ వలన రైతులు ఆర్థికంగా నష్టపోతున్న నేపథ్యంలో.. ముందస్తు వరిసాగుపై దృష్టి సారించారు. నీటి వసతి లభ్యత దృష్ట్యా బోరు, బావులు, చెరువుల కింద పంటను సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ వాసంతి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ పవన్‌కుమార్



కల్లూరులో చేపల మార్కెట్ వద్ద రద్దీ

చేపలకు డిమాండ్

కల్లూరు: మృగశిర కార్తె గురువారం ప్రారంభం కావడంతో కల్లూరులో చేపలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. కల్లూరు చుట్టు పక్కల ప్రాంతాల్లోని చెరువుల వద్ద నుంచి మత్స్యకారులు చేపలు తీసుకొచ్చారు. గురువారం ఒక్క రోజులోనే సుమారు 4 టన్నుల చేపలను విక్రయించారు. చేపలు కేజీ రూ.150 నుంచి రూ.200 వరకు ధర పలికింది.

తహసీల్ ఎదుట ధర్నా

ఏన్కూరు: ఏన్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు ఎస్‌కె.లాల్‌మియా మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నేరవేర్చకుండ బీఆర్ఎస్ ప్రభుత్వం సంబరాలు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి దశాబ్ది ఉత్సవాలను జరుపుకునే హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1,200 మంది అమరులైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కె.వెంకటేశ్వర్లు, మద్దెల పుల్లయ్య, తిరుపయ్య, ఆనంద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

యథేచ్ఛగా చెరువు మట్టి తవ్వకాలు

- అనుమతి ఒకచోటుకి.. తరలించేది మరో చోటుకి
- చోద్యం చూస్తున్న అధికారులు

కొణిజర్ల: మండలంలోని లాలాపురం చెరువులో మట్టి తోలకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. లాలాపురం చెరువులోని ఒండ్రు మట్టిని పొలంలో వేసుకునేందుకు గ్రామానికి చెందిన ఓ రైతు దరఖాస్తు చేసుకోగా.. జలవనరుల శాఖ అధికారులు పొలం పరిశీలించి అనుమతులు ఇచ్చారు. ఇక ఆ తర్వాత అసలు కథ మొదలైంది. ఈ పొలానికి పక్కనే ఓ బడా వ్యాపార వేత్తకు సంబంధించిన గోడౌన్ నిర్మాణం చేపట్టారు. దీని చుట్టూ మట్టి తోలేందుకు సదరు రైతు తీసుకున్న అనుమతిని ఉపయోగించుకుని వందలాది ట్రాక్టర్‌లతో మట్టి తోలకాలు చేపడుతున్నా.. పర్యవేక్షించాల్సిన ఐబీ అధికారులు, సిబ్బంది అటు వైపు చూడకపోవడం విశేషం. సాధారణ రైతులకు అనుమతులు ఇవ్వని అధికారులు బడా వ్యాపార వేత్తలకు ఎట్లా అనుమతులు ఇచ్చారని, వానాకాలంలో ఆ గుంతలు నిండిన తర్వాత రైతులు, ఇతర ప్రాణులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని పలువురు స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జలవనరుల శాఖ జేపీ మనోజను వివరణ కోరగా.. గోడౌన్‌కు తోలుతున్న విషయం మా దృష్టికి రాలేదని, గోడౌన్‌కు తోలినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.



లాలాపురం చెరువులో జేసీబీతో మట్టి తోలకాలు జరుపుతున్న దృశ్యం

అంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

ఎర్రుపాలెం: మండలంలోని గుంటుపల్లిగోపవరం గ్రామంలో గురువారం పలువురు చిన్నారులకు స్థానిక అంగన్‌వాడీ టీచర్లు మండడపు రాజేశ్వరి, వెంకమ్మ సామూహిక అక్షరాభ్యాసం చేశారు. బాగా చదువుకుని రాణించాలని ఆశీర్వదించారు. పోషణ అభియాన్‌పై తల్లులకు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ క్యార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో శ్రీసాయినాథుని ఆలయాల్లో గురువారం ఆలయ అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. శ్రీసాయిబాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మండలకేంద్రంలోని బాబా ఆలయంలో బనిగండ్లపాడు గ్రామానికి చెందిన బండారు అంకాలు, చేజర్ల మల్లిఖార్జున్‌రావులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

వైరారూరల్: సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ తనయుడు సుంకర శ్రీహర్ష(28) బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. మండలంలోని కోస్తాల గ్రామానికి చెందిన సుధాకర్ కుమారుడు శ్రీహర్షకు గుండెపోటు రావడంతో చికిత్స కోసం ఖమ్మం తరలిస్తుండగా మృతిచెందాడు. గురువారం ఆయన భౌతికాయానికి జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, బండి రమేష్, తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీపీ బొంతు సమత తదితరులు సందర్శించి పూలమాలలతో నివాళుర్పించారు.

నారాయణపురంలో విగ్రహ ప్రతిష్ఠాపన

– హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యే



నారాయణపురంలో పూజలు చేస్తున్న ఎంపీలు పార్థసారథిరెడ్డి, రవిచంద్ర, ఎమ్మెల్యే వెంకటవీరయ్య

సత్తుపల్లి/సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండలం నారాయణపురంలో గురువారం అభయాంజనేయ స్వామి, ముత్యాలమ్మతల్లి విగ్రహాలు బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీలు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని పూజలు చేశారు. ప్రతీ ఇంటికి బంధువులు రావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కాగా, బొడ్రాయి వద్ద కాంగ్రెస్, బీజేపీ నాయకులు డాక్టర్ దయానంద్, కోటూరి మానవతారాయ్, నంబూరి రామలింగేశ్వరరావు వేర్వేరుగా పూజలు చేశారు.

మినీ ట్యాంక్‌బండ్‌గా వేశ్యకాంతల చెరువు..

సత్తుపల్లి ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు వేశ్యకాంతల చెరువును రూ.4 కోట్లతో మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తామని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. వేశ్యకాంతల చెరువు వద్ద పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. అలాగే, బేతుపల్లి ప్రత్యామ్నాయ కాల్వను ఎన్టీఆర్ వరద కాల్వగా నామకరణం చేస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాగా, లారీ యజమానుల యూనియన్ అధ్యక్షుడిగా కొండపల్లి రమేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.కే.కిజర్, కోశాధికారిగా కాశిమళ్ల బాబురావు ప్రమాణ స్వీకారం చేయగా ఎమ్మెల్యే సండ్ర అభినందించారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఏసీపీ రామానుజంతో పాటు పీ.ఎల్.ప్రసాద్, చిన్నంశెట్టి శ్రీను, ఎస్.కే.మౌలాలీ, ఐ.శ్రీను, ఎస్.కే.మస్తాన్, గుండు ఉమామహేశ్వరరావు, నరుకుళ్ల రాములు, ఎస్.కే.మోసిన్, ముకరం హుస్సేన్ పాల్గొన్నారు.

బస్టాండ్ నిర్మాణానికి ప్రతిపాదనలు..

కల్లూరు: కల్లూరులో నూతన బస్టాండ్ నిర్మాణానికి ఎంపీ బండి పార్థసారథిరెడ్డి సమకూర్చిన నిధులతో అంచనాలు రూపొందించాలని ఎమ్మెల్యే వెంకటవీరయ్య ఆర్టీసీ ఉద్యోగి కిన్నెర ఆనంద్‌రావుకు సూచించారు. కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీలు నామా నాగేశ్వరరావు, బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు సూచనలు చేశారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

చింతకాని: మండలంలోని మత్కేపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. భూమిపూజ కార్యక్రమంలో మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొండలరావు, ఎంపీటీసీ తిరుపతి భాగ్యలక్ష్మి, అర్చకులు ఫణిహారం శ్రీనివాసాచార్యులు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భాస్కర్, నాయకులు గోవిందరావు, నాగార్జున్, రామారావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, కనకారావు, కొండయ్య, నారాయణ, ఉపేందర్, ప్రసాద్, నరేష్, వంశీ, గౌడ సంఘం సభ్యులు రామ్మూర్తి, బాబు, నర్సింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజలో పాల్గొని పూజలు నిర్వహిస్తున్న మల్లు నందిని

నూతన శివాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ..

మండలంలోని బస్వాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో వైభవంగా విగ్రహాలను ప్రతిష్ఠించారు. గురువారం వేదపండితులు కేతముక్కల అజయ్ శాస్త్రి, ప్రతాపుల మాధవశర్మ ఆధ్వర్యంలో.. శ్రీ కాశీ విశాలాక్షి అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి, శ్రీ కృష్ణ, సాయిబాబా, సరస్వతి, నవగ్రహ, ధ్వజశిఖర, ముత్యాలమ్మ తల్లి విగ్రహాలను వైభవంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహ ప్రతిష్ఠలో అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సాంబలక్ష్మీ, ఉపసర్పంచ్ రమాదేవి, ఎంపీటీసీ కొరివీరమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు

ముదిగొండ: మండలంలోని వనంవారి కిష్టాపురంలో ముదిరాజుల ఆధ్వర్యంలో నూతన ఆలయంలో గురువారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచన, బింబోద్ధాపన, రత్నన్యాసం, గర్భన్యాసం, ప్రతిష్టాంగ హోమం, పారమాత్మిక హోమం, అంతహోమం, మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను బొర్రా వాసుదేవాచార్యులు, శ్రీనివాసాచార్యుల శిష్యబృందంచే నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, ముదిగొండ సొసైటీ చైర్మన్ యలగొండ స్వామి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, మల్లెల అజయ్, రొడ్డ రామయ్య, కాకి సురేష్, రొడ్డ వీరభద్రం, కాకి జీవన్‌లు పాల్గొన్నారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

‘సాయిస్ఫూర్తి’లో ఎన్‌ఎఫ్‌డీపీ సెమినార్

సత్తుపల్లిరూరల్: మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ డీఎస్‌టీ/ఎస్ఈఆర్‌బీ ఆధ్వర్యంలో (ఎన్‌ఎఫ్‌డీపీ) నేషనల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగాం సెమినార్ గురువారం జరిగింది. ఈ సెమినార్‌కు కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఇంజనీరింగ్(ఈసీఈ) విభాగాధిపతులు, పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల శేఖర్‌బాబు, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ పి.నాగశేఖర్‌లు వ్యవహరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డీఎస్‌టీ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉందని, ఈ విభాగం భారతదేశంలోని సైన్స్‌అండ్ టెక్నాలజీలో కొత్త రంగాలను ప్రోత్సహించడానికి ఈ విభాగం నిర్మించబడిందన్నారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సెమినార్‌కు ఇతర రాష్ట్రాలతో కలిపి 85 మంది హాజరైనట్లు డాక్టర్ పి.శేఖర్‌బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యుడు, కళాశాల చైర్మన్ బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విదలు వర్చువల్ రియాలిటీ సిస్టం ద్వారా సెమినార్‌లో పాల్గొన్న ఫ్యాకల్టీ మెంబర్స్‌ను అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి, అన్ని బాంచ్‌ల విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..?



ముదిగొండ మండలంలో ఆర్‌అండ్‌బీ రోడ్లన్నీ గ్యాస్ పైపులైన్ల పేరుతో ఇష్టమొచ్చినట్లుగా ధ్వంసం చేస్తున్నారు. వల్లబి నుంచి బాణాపురం, కమలాపురం, వనంవారికిష్టాపురం, సువర్ణాపురం, న్యూలక్ష్మీపురంలో గ్యాస్‌లైన్ పైపుల కోసం ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ఇష్టమొచ్చినట్లు భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతున్నారు. ఆ మట్టిని రోడ్డుపైకి వచ్చేలా పోస్తున్నారు. ఈ క్రమంలో వాహనదారులకు ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులెవరూ.. ప్రయాణించే సమయంలో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలు చోట్ల మంచినీటి పైపులు, బీఎస్ఎన్ఎల్, వైర్లు కరాబు కావడంతో ఎక్కడిక్కడే సర్వీసులు నిలిచిపోయాయి. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - ముదిగొండ

ప్రశ్నించాల్సిన అధికారి : రాజేష్, ఆర్‌అండ్‌బీ ఏఈ, మధిర
సెల్ నంబర్ : 9441055478

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | ఖమ్మం-1 కె. సురేష్ - 90631 99777
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | మధిర వీరబాబు - 98498 64638
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
ఎన్. శేషయ్య - 99121 99148
ఎన్. జయరాజు - 96528 68642
రవికుమార్ - 99499 27792